RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 38 | గురువారం 4 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే

## శివకుమార్ ప్రమాణస్వీకారం

బెంగళూరు:

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో బుధవారం మధ్యాహ్నం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్త 2లో



### తెలంగాణను పెట్టుబడుల

## గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

- విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు
- పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు
- ఇరు ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు
- తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతిపై ఆసక్తి
- భవిష్యత్తులో వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో మరింత సహకారం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..

తెలంగాణను పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి వ్యాఖ్యానించారు. విదేశీ పెట్టు బడులను ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటోందని పేర్కొన్నారు. ఈ రోజు(బుధవారం) సీఎం రేవం త్‌రెడ్డిని.. దక్షిణాఫ్రికా ఉపాధ్య క్షుడు పాలస్ మషటైల్ బృందం ఎంసీహెచ్‌ఆర్డీలో కలిశారు.అధికారిక పర్యట నలో భాగంగా దక్షిణాఫ్రికా బృం దం హైదరాబాద్ వచ్చింది. ఈ సమా వేశంలో పెట్టుబడులపై సీఎం తో.. పాలస్ మషటైల్ బృందం చర్చించింది. ఈ సమా వేశంలో తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి దామో దర రాజనరసింహ, సీఎస్ రామకృష్ణా రావుతో పాటు పలువురు ఉన్నతాధికా రులు పాల్గొన్నారు.



## టీఎంసీలో తిరుగుబాటు.. 59 మంది ఎమ్మెల్యేల సంతకాలతో స్పీకర్‌కు లేఖ

పశ్చిమబెంగాల్‌లోని విపక్ష తృణమూల్ కాంగ్రెస్ (౧వీజ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది పార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ ఇటీవల పార్టీ నుంచి బహిష్కరణ గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకున్నారు.

2

### ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడి

## ఇంట్లో ఏసీబీ సోదాలు

2



నగరంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఇంట్లో ఈరోజు(బుధవారం) ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. భుజంగరావు బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి.



## ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చిచెప్పింది.

2

### తెలంగాణ కచ్చితంగా

## ఇక్కడి భూమి పుత్రుల జాగీరే



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు.

2



## హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 21 మంది మృతి

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది.

2

### రాష్ట్ర ప్రజలకు చల్లటి

## వార్త.. ఇవాళ, రేపు వర్షాలు..



2

ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది

## మాదాపూర్ కేబుల్ బ్రిడ్జ్ పై నుంచి దూకి యువతి ఆత్మహత్య

హైదరాబాద్: మాదాపూర్ కేబుల్ బ్రిడ్జ్ పై నుంచి దూకి యువతి ఆత్మహత్య చేసుకుంది. నాగోల్ కు చెందిన రోజా రమణి మాదాపూర్ మెడికవర్ హాస్పిటల్ లో అకౌంటెంట్ గా పని చేస్తున్నారు. నాగోల్ లో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటూ మాదాపూర్ మెడికవర్ లో ఉద్యోగం చేస్తున్నారు. తమ కూతురు రోజా రమణి కనబడడం లేదంటూ నాగోల్ పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. నాగోల్ పోలీసులు యువతి మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు కారణంగా కేబుల్ బ్రిడ్జి పై నుంచి రోజా రమణి దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. తెలిసినవారికి డబ్బులు ఇచ్చి సమయానికి యువతి లోన్ కట్టలేకపోయింది. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. యువతి మృతదేహాన్ని బయటకు తీసి గాంధీ ఆస్పత్రికి తరలించారు.

### నోరు ఉందని పవన్ ఇష్టం వచ్చినట్లు

## మాట్లాడితే బాగుండదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



2 లో..

నోరు ఉందని జనసేన అధినేత, ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హితవు పలికారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో పుష్కరాల పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు.

# టీఎంసీలో తిరుగుబాటు.. 59 మంది ఎమ్మెల్యేల సంతకాలతో స్పీకర్‌కు లేఖ

**కోల్‌కతా: అన్వేషనేత్రం ప్రతినిధి**

పశ్చిమబెంగాల్‌లోని విపక్ష తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది పార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ ఇటీవల పార్టీ నుంచి బహిష్కరణ గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకున్నారు. తన వర్గం ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్‌కు బుధవారంనాడు అందజేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా రితబ్రత బెనర్జీని, డిప్యూటీ లీడర్లుగా సెయిలీ సాహా, అహ్మద్ ఖాన్ పేర్లను ఈ లేఖలో ప్రతిపాదించారు. దీనికి ముందు టీఎంసీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బస్సులో అసెంబ్లీకి వచ్చారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తమ బలం చాటుకునేందుకు వారంతా కలిసికట్టుగా వచ్చారు. రెబల్ ఎమ్మెల్యేలకు రితబ్రత నాయకత్వం వహిస్తున్నారు. కాగా, లేఖపై సంతకాలు చేసిన ఎమ్మెల్యేలలో రితబ్రత బెనర్జీ (ఉలుబేరియా పూర్బ), సందీపన్ సహా (ఎంటల్లీ), సబీనా యాస్మిన్ (సుజాపూర్), చంద్రనాథ్ సిన్హా (బోల్పూర్), నియామత్ షేక్ (హరిహర్‌పార), సెయిలీ సాహా (కేశ్‌పూర్), తపస్ మైతీ (దోమ్‌జూర్), అరూప్ రాయ్ (హౌరా మధ్య), ఎండీ గులామ్ రబ్బాని (గోల్పోఖర్), ఉషారాణి మోండల్ (మినాఖాన్), ప్రియాల్ పాల్ (సంక్రయిల్), గుల్షన్ ముల్లిక్ (పాంచ్లా), రతిన్ ఘోష్ (మధ్యంగ్రామ్), సుభాశిష్ దాస్ (మహేష్‌తాల), ముస్తాఫిజుర్ రెహమాన్ (భరత్‌పూర్), అఖ్రుజ్జామన్ (రఘునాథ్‌గంజ్), సమీర్ ముఖర్జీ (రతువా), ప్రసూన్ బెనర్జీ (చంచల్) ఉన్నారు. మరోవైపు, 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ పార్టీ నుంచి సస్పెండయిన రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకోవడం, సంతకాలతో కూడిన లేఖను స్పీకర్‌కు అందజేయడంపై మమతా బెనర్జీ అధికారింగా ఇంకా స్పందించలేదు. అయితే పార్టీ లెజిస్లేటివ్ విభాగం కీలక నియామకాల వివరాలను టీఎంసీ సీనియర్ నేత కల్యాణ్ బెనర్జీ అసెంబ్లీ స్పీకర్‌కు తెలియజేశారు. శోభన్‌దేవ్ ఛటోపాధ్యాయ్‌ను అసెంబ్లీలో విపక్ష నేతగా, ఆషిమా పాత్ర, నయన బందోపాధ్యాయ్ డిప్యూటీ లీడర్లుగా, చీఫ్ విప్‌గా ఫర్హాద్ హకీమ్‌ను పార్టీ నియమించినట్టు తెలియజేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అభియోగంపై ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సహాలను పార్టీ నుంచి ఇటీవల టీఎంసీ బహిష్కరించింది. ఈ నేపథ్యంలో తమదే అసలైన టీఎంసీ అంటూ రితబ్రత బెనర్జీ స్పీకర్‌కు లేఖ అందజేయడం సంచలనమవుతోంది. టీఎంసీకి 80 మంది శాసనసభ్యులు ఉండగా వీరిలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మద్దతు ఉంటే ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఆ ఎమ్మెల్యేలపై వేటుపడదు. ఆ ప్రకారం తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు వర్గంలో 53 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరిగా ఉండాలి. అయితే తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని రితబ్రత బెనర్జీ పేర్కొనడం, స్పీకర్‌ను కలిసి లేఖ ఇవ్వడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 21 మంది మృతి

**ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది.

**అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి**

ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు చేసిన చట్టాలు పూర్తిగా చెల్లుతాయని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ జూదాలను నిషేధించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వెల్లడించింది. బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందేలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించడం సరైనదేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం నుంచి ఈ చరిత్రాత్మక తీర్పు వెలువడింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడి ఇంట్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

నగరంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఇంట్లో ఈరోజు(బుధవారం) ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. భుజంగరావు బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. సూర్యాపేటలోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారు. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు కీలక నిందితుడిగా ఉండి అరెస్ట్ అయి జ్యుడిషియల్ రిమాండ్‌కు వెళ్లి ప్రస్తుతం సస్పెండ్‌లో ఉన్నారు. పోలీస్ శాఖలో పనిచేసిన సమయంలో భారీగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగం నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో 15 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.

# తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

## విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు

## పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు

## ఇరు ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు

## తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతిపై ఆసక్తి

## భవిష్యత్తులో వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో మరింత సహకారం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

తెలంగాణను పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) సీఎం రేవంత్‌రెడ్డిని.. దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాలస్ మషటైల్ బృందం ఎంసీహెచ్‌ఆర్డీలో కలిశారు. అధికారిక పర్యట నలో భాగంగా దక్షిణాఫ్రికా బృందం హైదరాబాద్ వచ్చింది. ఈ సమావేశంలో పెట్టుబడులపై సీఎంతో.. పాలస్ మషటైల్ బృందం చర్చించింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబు, పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, పారదర్శక




మంత్రి దామో దర రాజనరసింహ, సీఎస్ రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, పారిశ్రామిక, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సమాచార సాంకేతికత, తయారీ, మౌలిక సదుపాయాలు, ఫార్మా, వ్యవసాయం తదితర రంగాల్లో పరస్పర సహకార అవకాశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులు పాలన, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ తెలంగాణ ప్రత్యేకతలని వివరించారు. దక్షిణాఫ్రికా కంపెనీలు తెలంగాణలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా ఇరు ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు. దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాలస్ మషటైల్ కూడా తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతిపై ఆసక్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో మరింత సహకారం కొనసాగించేందుకు ఇరు పక్షాలు సానుకూలంగా స్పందించాయి.

# తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు.

**ప్రజలుగా కలసి ఉండాలని కోరుకున్నాం..**

'పవన్ కళ్యాణ్.. మీరు ఇక్కడకి రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో.. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు.

**దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చు..**

తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. 2018లో చంద్రబాబు కూడా పోటీ చేశారని తెలిపారు. 'పవన్.. తెలంగాణలో పోటీ చేయండి.. ఎవరు వద్దంటున్నారు. ఇక్కడకు వచ్చి అనాయాసంగా మాట్లాడటం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కదం తొక్కిన నేల ఇది. ఆవిర్భావ దినోత్సవం రోజు విభజన తీరు సరిగా లేదని అంటున్నారు. తెలంగాణపై ఉల్టాపల్టా మాటలెందుకు? తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం రోజు పవన్ సభ పెడతానంటే ఎలా. పవన్ మీటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. వందల మంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవుపలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు.

**తెలంగాణ కథలో విలన్ కాంగ్రెస్..**

పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని




వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు.

**కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదం..**

తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు చల్లటి వార్త.. ఇవాళ, రేపు వర్షాలు..

**హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి**

ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 50 నుంచి 60 కి.మిల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్, నల్గొండ, సూర్యపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, నిజామాబాద్ జిల్లాలకు అరెంజ్ అలర్ట్, ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్‌తో పాటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, జనగామ, సిద్ధపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# నోరు ఉందని పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుండదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**వెల్గటూర్:**

నోరు ఉందని జనసేన అధినేత, ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హితవు పలికారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో పుష్కరాల పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై



మంత్రి స్పందించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. నోరు ఉందని పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ సభకు అనుమతిపై ప్రభుత్వా నిబంధనల ప్రకారం సభ నిర్వహణకు అనుమతి ఇస్తారని మంత్రి తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ను హీరోగా అందరూ అభిమానిస్తారన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ములు లాగా కలిసి ఉంటున్నారని అన్నారు. భారత దేశంలోనే తెలంగాణ ప్రజలకు ఉన్న మంచి మనసు ఎవరికీ ఉండదన్నారు. తెలంగాణ ప్రజలు దయా గుణంతో ఉంటారని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో మారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అడ్లూరి జోస్యం చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో పుష్కరాల పనులు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల భక్తులు ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏడాది ముందుగానే పుష్కరాల పనులు ప్రారంభించి సకల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి వివరించారు.

## ఓటు హక్కుపై బీజేపీ దాడి....

### సర్ పేరుతో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు బీజేపీ కుట్ర.....

### బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమం.....

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి...

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :03 (అన్వేషనేత్రం)**

::రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని, సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు. బుధ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్యాంక్ ఎట్ హాల్ రెండు రోజులపాటు జరిగే సిపిఐ ( ఎం )పార్టీ సూర్యాపేట జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి, మాట్లాడుతూధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతుందని ఆరోపించారు. ఇప్పటికే యుద్ధాల మూలంగా ప్రజలపై బారాలు పడి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇంధన ఆయిల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచమని చెప్పి రోజు విడిచి రోజు పెంచడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న








నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు 2500, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి హామీలు అటకెక్కించారని విమర్శించారు.

**రైతు డిస్కం ను ఉపసంహరించుకోవాలి.**

**సిపిఐ ( ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్**

రైతుల పొలాల్లో విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం రైతు డిస్కంను తీసుకొచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కం ద్వారా రైతులు, పేద ప్రజలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా విభజించి కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. దీని మూలంగా దేశంలోని కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబిజీరాంజి పేరుతో నూతన బిల్లును తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు అమలు అయితే కోట్లాదిమంది ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం వల్ల అనేక కుటుంబాలలో వెలుగులు ప్రసరిల్లాయని అన్నారు. రెండు పూటలా ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. వడదెబ్బ బాధితులకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు.

ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖ కార్యదర్శిలు, సిపిఎం మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.




ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించి,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం..92ఏళ్ల వయసులో ఢిల్లీ వేదికగా ఎముకలు కొరికే చలిలో వారు చేసిన ఆమరణ నిరహార దీక్ష మనందరికీ స్ఫూర్తిదాయకం..బాపూజీగా మనందరం పిలుచుకునే కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పోరాట పటిమ తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుంది..

“తొలిదశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి,తెలంగాణ వచ్చేవరకు ఏ పదవీ తీసుకోనని ప్రకటించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.. ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఎంత చెప్పినా,తెలంగాణ రావాలని ఏకైక కోరికతో 93 ఏళ్ల వయస్సులో కూడా అ చలిని లెక్కచేయకుండా 94 ఏళ్ల వయస్సులో మరణించారు..ఈ సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను..

మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

### ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 03 (అన్వేషనేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వేబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వీటిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వర్షాకాల ముందస్తు చర్యలు, శానిటేషన్, త్రాగునీరు, ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సభలకు మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఇందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామ సభలను ఉదయమే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సభలు జరిగే చోట తాగునీరు వంటి అన్ని కనీస మౌలిక వసతులు కల్పించాలని, షెడ్యూల్ వివరాలను గ్రామాల్లో ముందే చాటింపు వేయించి ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన**

ఈ వర్షాకాలంలో జిల్లాలో సాధారణం కంటే కొంత తక్కువ వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం ఎక్కువగా పండుతుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహించాలన్నారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు గ్రామ సభల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ




అధికారులను ఆదేశించారు.

**ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు. జూలై 31న ఓటరు ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితా ప్రచురణ జరుగుతుందని, అనంతరం అభ్యంతరాల స్వీకరణ, నోటీసుల జారీ ఉంటుందని వివరించారు.

అక్టోబర్ 1వ తేదీన ఓటర్ల తుది జాబితాను (ఫైనల్ పబ్లికేషన్) విడుదల చేస్తారని పేర్కొన్నారు. 2002 నాటి జాబితా ప్రకారం కొత్త ఇంటెన్సివ్ జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను ఎలిమినేషన్ ఫామ్‌లో నమోదు చేసి, నిర్ధారించుకుని బీఎల్ఓలకు అందించాలన్నారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేని వారు తమ తల్లిదండ్రుల వివరాలను ఫామ్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని, ఒకవేళ తల్లిదండ్రుల పేరు కూడా లేకపోతే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

**వర్షాకాల ముందస్తు చర్యలు చేపట్టాలి**

వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, మ్యాజిక్ సోక్ పిట్స్, జల సంరక్షణ, వన సంరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

**బడి బాటపై ప్రత్యేక చర్చ నిర్వహించాలి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు చేపట్టిన ‘బడి బాట’ కార్యక్రమంపై గ్రామ సభల్లో ప్రత్యేకంగా చర్చించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లోని పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చొరవ చూపి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, ఇఇ మిషన్ భగీరథ అరుణాకర్ రెడ్డి, డిఇఓ అశోక్, డిఐఇఓ సులోచన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ.

### పారదర్శకంగా కౌన్సిలింగ్.

### సిబ్బంది ఆరోగ్యం, సేవలు, పనితీరు కు ప్రాధాన్యం ఇస్తూ బదిలీ.

### వత్తిడి, సమస్యలను అధిగమించి పని చేయాలి.

### వివాదాలకు తావులేకుండా చట్టపరిధిలో పని చేయాలి.

### ప్రజలకు పోలీస్ సేవలు అందించడంలో సమర్థవంతంగా పని చేయాలి.

### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 03 (అన్వేషనేత్రం):**

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్ల కు, 25 మంది కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పి నరసింహ. వివాదాలకు తావులేకుండా ఒత్తిడిని సమస్యలను అధిగమిస్తూ ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో చట్ట పరిధిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.

సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తూ అయా పోలీస్ స్టేషన్ ల నందు సర్వీసు కాలం పూర్తి చేసుకున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 25 మంది కానిస్టేబుళ్లకు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు మాట్లాడుతూ కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం, అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి ఈ స్థాయికి వచ్చారు అన్నారు, మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు,







తోటి సిబ్బందికి పనిలో కలుపుకుని కష్ట పడి పని చేస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపినారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం, మెళకువలు చూపాలి, కొత్త చట్టాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ స్టేషన్ ఇంఛార్జి అధికారిగా పోలీస్ స్టేషన్ లో అన్ని విధులను, పనులను పర్యవేక్షణ చేయాలి. సమస్యలు, ఫిర్యాదులను పై అధికారుల దృష్టిలో పెట్టాలి. అధికారులతో మంచి సమన్వయం కలిగి ఉండాలి అన్నారు. హెడ్ కానిస్టేబుల్ బాధ్యతగా ఉండకపోతే స్టేషన్ లో ఉన్న క్రింది స్థాయి సిబ్బంది పనిలో నైపుణ్యం సాధించలేరు అన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు, విధులు నిర్వర్తించే చోటే నివాసం ఉండాలని అన్నారు.

అంచనాలకు మించి పని చేయాలని అన్నారు. పిర్యాదుదారుల పట్ల మర్యాద ప్రవర్తించాలి, బరోసా కల్పిస్తూ వేగంగా స్పందించాలని సూచించారు. సామాజిక అంశాలు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాలు, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, అసాంఘిక చర్యల నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. చట్టప్రకారం పని చేయండి. నేరాలు, తప్పులు చేసేవారి పట్ల, ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పట్ల. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు అన్నారు.

ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ సబితా రాణీ, సీసీ సందీప్, సిబ్బంది ఉన్నారు.

## ఆస్పత్రి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య గారు**

వరంగల్ వీ+వీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రాష్ట్ర పర్యాటక దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, కలెక్టర్లు సత్య శారద, చాహత్ బాజ్‌పాయ్ కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ప్రధానంగా ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల నాణ్యత, రోగులకు సౌకర్యాలు, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు నూతన నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై సమగ్ర సమీక్ష నిర్వహించారు.మీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద ప్రభుత్వ వైద్య సంస్థగా పేరొందిన ఎంజీఎం ఆస్పత్రి నిరుపేదలకు ఆపద్బాంధవుడిగా నిలుస్తోందని, ఈ ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తున్న ఈ ఆస్పత్రి సేవలను మరింత విస్తరించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆస్పత్రి అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం హెచ్‌డీఎస్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రికి సంబంధించిన సమస్యలు, అవసరాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పీఎంఎస్ఎస్‌వై (గ్రామీణ్) పథకం కింద మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# డికెకు అధికార పీఠం.. కమలంలో కలవరం



దేశం మొత్తం ప్రభంజనాలు సృష్టిస్తున్నప్పటికీ దక్షిణాదిన మాత్రం బిజెపి ఎత్తుగడలు సాగడం లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి ప్రభుత్వాలలో భాగస్వామిగా ఉన్నప్పటికీ మిగిలిన రాష్ట్రాలలో ఆ పార్టీ వ్యూహాలు ఎదురుతిరుగుతున్నాయి. కేవలం కర్ణాటకలో ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ, గతంలో రెండు సార్లు అధికారంలోకి రాగలగడంతో వచ్చే ఎన్నికలలో తిరిగి అధికారం చేపట్టగలమనే భరోసాతో ఉంటూ వస్తోంది. అయితే, ఎన్నికలకు రెండేళ్లకు ముందే కాంగ్రెస్ ఎటువంటి హడావుడి లేకుండా సామరస్యంగా ముఖ్యమంత్రిని మార్పు చేయగలగడం, డికె శివకుమార్‌ని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం బిజెపిలో ఖంగారు సృష్టిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత ఆధారంగా వచ్చే ఎన్నికలలో కర్ణాటకలో తిరిగి మరోమారు అధికారంలోకి రాగలమనే ఆశలు వమ్ముకావచ్చనే ఆందోళన ఆ పార్టీ వర్గాలలో కనిపిస్తున్నది. సిద్ధరామయ్య మాదిరిగా శివకుమార్‌కు పరిపాలనపై పట్టు ఉన్నట్లు ఇప్పటివరకు నిరూపితం కాలేదు. అయితే, ధనబలంతోపాటు కండబలం కూడా కలిగిన వ్యక్తిగా పేరొందడంతో ఆయనను ఎదుర్కోవడం ఇబ్బందులకు గురిచేయవచ్చనే ఆందోళన ఆ పార్టీ వర్గాలలో కనిపిస్తున్నది. పైగా, పార్టీ నేతలలో అనేక వర్గాలు, కలహాలు ఆ పార్టీకి ఆందోళన కలిగిస్తున్నది. అందుకనే గత వారం నాలుగు రాష్ట్రాలలో పార్టీ అధ్యక్షులను నియమించినా కర్ణాటకకు నియమించలేకపోయింది. ముఖ్యంగా కాంగ్రెస్ శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసిన్నప్పటి నుండి బిజెపి జాగ్రత్తగా వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నది. మొత్తం దేశంమీద బిజెపి ఇంకా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సింది కర్ణాటకలోనే కావడం గమనార్హం. పార్టీలో కీలకమైన జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ స్వరాష్ట్రం కర్ణాటక కావడం, రాష్ట్రంలో పార్టీలో కుమ్ములాటలకు ఆయననే కేంద్రబిందువుగా భావిస్తూ ఉండడంతో పార్టీ తొందరపడి నిర్ణయం తీసుకునేందుకు సిద్ధపడటం లేదు. శివకుమార్ బెంగళూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కావడం, దేశం మొత్తం మీద సంపన్నుడైన ముఖ్యమంత్రి కావడంతో ఆయనకు బిజెపిలోని పలువురు నాయకులతో సన్నిహిత సంబంధాలు కూడా ఉన్నాయి. పైగా, ఆర్‌ఎస్ఎస్ లోని ప్రముఖులతో సైతం ఆయనకు సాన్నిహిత్యం ఉంది. అందుకనే బిజెపిలో కుమ్ములాటలు తీవ్రమైతే వాటిని కాంగ్రెస్‌కు సానుకూలంగా శివకుమార్ ఉపయోగించుకునే అవకాశం ఉందని కూడా ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న శివకుమార్‌ను బిజెపిలో చేరితే ముఖ్యమంత్రిగా చేస్తామంటూ చాలాకాలంగా ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆయనపై సోదాలు జరిపిన పలువురు సిబిఐ, ఇడి అధికారులు సైతం 'మీరు బిజెపి లో చేరితే మాకు ఈ విధంగా తరచూ దాడులు చేసే శ్రమ ఉండదు' అంటూ స్పష్టమైన సంకేతం ఇచ్చారని తెలుస్తోంది. ఆయన అరెస్ట్‌కు కూడా సిద్ధపడ్డారు గాని బిజెపి వలలో చిక్కుకొనేందుకు ఇష్టపడలేదు. 2019లో ఇడి అరెస్ట్ చేసిన సమయంలో జైలుకు వెళ్లి స్వయంగా సోనియా గాంధీ ఆయనను పరామర్శించారు. ఇప్పటివరకు అరెస్ట్ అయిన చిదంబరంతో సహా ఇతర కాంగ్రెస్ నాయకులు ఎవ్వరినీ ఆమె ఆ విధంగా పరామర్శించకపోవడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాలలో ఎక్కడా బిసి ముఖ్యమంత్రి లేకపోవడంతో గుర్తింపుపొందిన బిసి నేత, సుదీర్ఘ పరిపాలన అనుభవం కలిగిన సిద్ధరామయ్యను మార్చేందుకు రాహుల్ గాంధీ సందేహించినా సోనియా గాంధీ, ప్రియాంక వాద్రా పట్టుబట్టి శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేసినట్లు తెలుస్తోంది. తనకున్న ఆర్థిక అండదండలతో వ్యవస్థలను 'మానేజ్' చేయడంలో బిజెపి నాయకులకు ఆయన ఏమాత్రం తీసిపోరనే ప్రచారం కూడా ఉంది. పైగా, కర్ణాటకలో రాజకీయంగా బలమైన వర్గంగా పేరొందిన, జనాభాలో 10 శాతం వరకు ఉన్న వక్కలింగ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు ఆ వర్గంలో మంచి పట్టుకూడా ఉంది. బిజెపి ఎక్కువగా 11 శాతంకు పైగా ఉన్న లింగాయత్‌ల మద్దతుపై ఆధారపడుతుంది. అయితే, యడ్యూరప్ప తర్వాత ఆ సామాజిక వర్గంపై పూర్తిగా పట్టుగల నేతలు బిజెపిలో లేరు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఉన్న యడ్యూరప్ప కుమారుడు విజయేంద్రకు ఇంకా ఆ సామాజిక వర్గంపై చెప్పుకోదగిన పట్టు ఏర్పడలేదు. పైగా, ఆయనకు పార్టీలోనే కీలకమైన నేతల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది. ఆయనను ఆ పదవిలో కొనసాగింపుపై పార్టీ అధిష్టానంపై పలు ఒత్తిడులు ఎదురవుతున్నాయి. మరో లింగాయత్ నాయకుడు, బసనగౌడ పాటిల్ యత్నాల్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించారు. మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు ఆన్‌లైన్ ప్రకటన సేవలు ఆధ్యాత్మిక కంటెంట్‌ాశ్రీంశీ =ఝుం - పరీక్షల నిర్వహణలో అస్తవ్యస్తం కాంగ్రెస్‌కు ఒక వొక్కలిగ నాయకుడు నాయకత్వం వహించడం, లింగాయత్‌లలో తమ మద్దతును పటిష్టం చేసుకోవాలని పార్టీ చూస్తున్న తరుణంలో, కర్ణాటకలో బిజెపికి నాయకత్వం వహించే విజయేంద్ర అవకాశాలు మెరుగైన్నట్లు పలువురు పార్టీ నాయకులు భావిస్తున్నారు. అయితే, ఒక లింగాయత్ నాయకుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం వల్ల, వాక్చాతుర్యం, ప్రజాదరణ పొందిన వొక్కలిగ నాయకురాలైన కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. నిర్భయత్వానికి పేరుగాంచిన కరంద్లాజే 'యడ్యూరప్ప శిబిరం' నుండి వచ్చినా ఇప్పుడు పార్టీలో పలు వర్గాల మద్దతు పొందగలుగుతున్నారు.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని మోడల్ ఆలయంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ,జూన్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**









నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయాన్ని మోడల్ ఆలయంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, అనంతరం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. దేవాలయం వద్ద ఇప్పటికే కళ్యాణ మండపం, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని, కేంద్ర రహదారుల నిధుల ద్వారా రూ.50 కోట్లతో నల్లగొండ–-ధర్వేశిపురం రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తై, బుధవారం నుంచి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అలాగే ధర్వేశిపురం ప్రాంతంలో ఒక భారీ పరిశ్రమ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.రూ.239 కోట్ల వ్యయంతో ధర్వేశిపురం మీదుగా గుర్రంపోడు--కొండమల్లేపల్లి--దేవరకొండ--డిండి వరకు హ్యాం రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ధర్వేశిపురాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని గ్రామానికి తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.1300 కోట్లతో 480 రహదారులను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. కనగల్ మండలంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.నల్లగొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏఎంఆర్పీ కాలువల లైనింగ్ పనులు చేపట్టామని, మరో రెండేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తయితే రైతులకు రెండు పంటలు పండించే అవకాశం కలుగుతుందని అన్నారు. నల్లగొండ పట్టణం చుట్టూ రూ.900 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతోందని, తాగునీటి సదుపాయాలు, విద్యాభివృద్ధికి పలు చర్యలు చేపడుతున్నామని వివరించారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తోందని, ఈ పనులు పూర్తయితే గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సీహెచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధికి మంత్రి ఆధ్వర్యంలో రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, మిగిలిన రూ.5 కోట్లతో దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలకు వెళ్లే రహదారి నిర్మాణానికి సహకరించాలని మంత్రిని కోరారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, కనగల్ తహసీల్దార్ పద్మ, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## జీవో నెంబర్ 7 ను రద్దు చేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్



**నేరేడుచర్ల:- జూన్ 3 అన్వేషనేత్రం**

రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి జీవో నెంబర్ 7 ను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోనే పథకాన్ని కొనసాగించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు బుధవారం నాడు ఫీజు రియంబర్స్మెంట్ నిధులువిడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన సందర్భంగాఆయన మాట్లాడుతూ.... ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోవడంతో బీసీ వ్యతిరేక పార్టీగా ముద్ర వేసుకుంటున్నదని, ఇప్పుడు ఈ జీవో నెంబర్ 7ను రద్దు చేయకపోతే రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యమై బీసీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉద్యమ బాట పట్టక తప్పదని, ఇప్పటికే అనేక సందర్భాలలో బీసీ విద్యార్థులకు ఫీజు నిధులను విడుదల చేసి పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయవద్దని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశామని అయినా ప్రభుత్వం పెడ చెవిన పెట్టడం శోచనీయమని అన్నారు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక కాలేజీ యాజమాన్యాల వారు విద్యార్థులను నానా తిప్పలు పెడుతున్నారని వారి మెమో లను టీసీలను ఇవ్వకుండా తమ దగ్గరే అట్టిపెట్టుకుంటున్నారని వారు కాలేజీలు నడిపించ లేక మూసి వేసుకుంటున్నారని ఇది అత్యంత ప్రమాదకరమైన విషయాన్ని రాష్ట్రం ముఖ్యమంత్రి గ్రహించాలని, హైడ్రా వంటి పథకాలకు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు ఒక లెక్కలోనిది కాదని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి తక్షణమే జీవో నెంబర్ 7 ను రద్దుచేసి పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని లేనియెడల తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కల్లూరు సైదాచారి మట్టపల్లి రావు మల్లేష్ జెర్రి పోతుల వెంకటయ్య పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

### గ్రామ సర్పంచ్ ( మాధవరెడ్డి) ఉప సర్పంచ్ ( నాగరాజు) ఆధ్వర్యంలో



**నేరేడుచర్ల :- జూన్ 3 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామపంచాయితీ పరిధిలో 7 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభన్, వార్డు నెంబర్లు, గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఇన్-సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్‌లు

### ప్రభుత్వ నిర్ణయంపై టీఆర్టీఎఫ్ హర్షం

### ఉపాధ్యాయులకు సువర్ణావకాశమని వ్యాఖ్య

**నల్లగొండ, జూన్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ఇన్–సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా రెండు (టెట్ ) పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం మెమో నం. 2691/ఎస్ఈఆర్–×××/2026–2 జారీ చేయడం ఉపాధ్యాయులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని సంఘం నాయకులు పేర్కొన్నారు. అపెక్స్ కోర్టు ఆదేశాల ప్రకారం 2028 ఆగస్టు 31లోపు ఇన్–సర్వీస్ టీచర్లందరూ టెట్ అర్హత సాధించాల్సి ఉన్న నేపథ్యంలో, ప్రత్యేక టెట్‌ల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు చేసిన కృషి ఫలితంగానే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. సాధారణ అభ్యర్థులతో పోటీ పడకుండా ఇన్–సర్వీస్ టీచర్లకు ప్రత్యేకంగా నిర్వహించే ఈ టెట్ పరీక్షలను ఉపాధ్యాయులు సద్వినియోగం





చేసుకోవాలని సూచించారు. అపెక్స్ కోర్టు నిర్దేశించిన గడువులోపు అర్హత సాధించేందుకు ఈ ప్రత్యేక టెట్‌లు సువర్ణావకాశంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఉపాధ్యాయ అనుకూల నిర్ణయంపై టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మనగోటి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని వారు ఆకాంక్షించారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ మరిశెట్టి నివేదిత



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 03 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట:నాణ్యమైన ఆహార పదార్థాలు, మెరుగైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల స్వగృహ ఫుడ్స్ దుకాణాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను కోరుకుంటున్నారని, అలాంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపార సంస్థలు సేవలు అందించాలని సూచించారు.తిరుమల స్వగృహ ఫుడ్స్ యాజమాన్యం నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు కంది బండ నాగరాజు, మామిడాల కళాధర్ మాట్లాడుతూ,తమ సంస్థకు ఆహార ఉత్పత్తుల తయారీ రంగంలో 30 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. స్థానికంగా మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాలకు సైతం తమ ఉత్పత్తులను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, పుట్టినరోజు వేడుకలు, ఇతర ఫంక్షన్ల కోసం ఆకర్షణీయమైన డెకరేషన్‌తో ప్రత్యేక స్వీట్స్ బుట్టలను తయారు చేసి అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గుణగంటి హేమ సతీష్, గండూరి పావని కృపాకర్, పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ కవ్వం పల్లి సత్యనారాయణ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ గ శ్రీ వంకేశ్వరం నిరంజన్

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ): విరహత్ అలీ

## నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా మళ్లీ గార్లపాటి కృష్ణారెడ్డి ఎన్నిక

**నల్లగొండ/నకిరేకల్,జూన్ 3**

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అని రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో మంగళవారం నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాసభలకు ముందు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి సభా వేదిక వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో సాగిన ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ, నల్గొండ జిల్లా ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, అలాంటి చైతన్యవంతమైన గడ్డపై జర్నలిస్టుల మహాసభలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పనిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 14 వేలకుపైగా సభ్యత్వాలు నమోదయ్యాయని తెలిపారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీ వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.మహాసభల సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గార్లపాటి కృష్ణారెడ్డి మరోసారి ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే చిన్న పత్రికల సంఘం, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంఘాలతో పాటు వివిధ నియోజకవర్గాల కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. నాగయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివారెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్, గౌరవాధ్యక్షుడు రేపాల సతీష్, నాయకులు బయన్న, శీను, కందగట్ల శ్రీధర్, బుడిగ సైదులు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





అన్వేషనేత్రం

## బెంగుళూరు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి.. కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారానికి హాజరు.



హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు బుధవారం మధ్యాహ్నం రాజధాని హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో కర్ణాటక రాజధాని బెంగుళూరుకు బయలుదేరి వెళ్లారు. బెంగుళూరులో ఈరోజు సాయంత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న కర్ణాటక నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న శ్రీ డీకే శివకుమార్ గారి ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ పర్యటనకు వెళ్లారు. సాయంత్రం జరగబోయే ఈ భారీ బహిరంగ ప్రమాణస్వీకార వేడుకలో రేవంత్ రెడ్డి గారు పాల్గొని, కర్ణాటక నూతన ప్రభుత్వానికి మరియు డీకే శివకుమార్ గారికి తెలంగాణ ప్రజల తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయనున్నారు.ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అగ్రనేతలు, విఐపీలు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి బెంగుళూరు పర్యటన నేపథ్యంలో ఇరు రాష్ట్రాల సరిహద్దు రాజకీయ, అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి గారు రాత్రికి తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

## జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ జిల్లా మడికొండలోని మహిళా ప్రాంగణంలో డీఆర్డీఏ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సాధికారతకు తోడ్పాటుగా 1 కోటి 50 లక్షల తో నిర్మించనున్న జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.., మహిళల ఆర్థిక సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాదని అన్నారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా యజమానులుగా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే స్థాయికి తీసుకెళ్తోందన్నారు. మహిళలకు అవకాశం కల్పిస్తే వారు ఏ రంగంలోనైనా అద్భుత విజయాలు సాధించగలరని, ఇంటిని చక్కదిద్దే మహిళకు అవకాశం ఇస్తే వ్యాపారం, పరిశ్రమ, వ్యవసాయం, సేవా రంగం ఇలా అన్ని రంగాల్లోనూ తన ప్రతిభను చాటగలరని పేర్కొన్నారు.అదే విధంగా నేడు మడికొండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని, ఇకపై "మడికొండలో మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ఉంది" అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం






కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ కార్యక్రమాలు, సోలార్ రంగం వంటి అనేక రంగాల్లో మహిళలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలను నాయకత్వ స్థానాల్లో నిలబెట్టే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ఆదాయ వనరులు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించబడనున్న ఈ పెట్రోల్ బంక్ మహిళలకు స్థిరమైన ఆదాయాన్ని అందించడమే కాకుండా, మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మహిళలు



కుటుంబానికి, సమాజానికి వెన్నెముకలాంటివారని, వారు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. అందుకే మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇస్తూ, మహిళలు అన్ని రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ఐజుఐూ శ్రీనివాస్, ధ్రీజూ వీణ సుధీర్, ముఖ్య నాయకులు, ఐకేపీ (×ఖ్రా) రీజినల్ కోఆర్డినేటర్లు, సీసీలు మరియు స్వయం సహాయక సంఘాల (గ్రాఎ+) మహిళా ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజంలో తెలంగాణ-దక్షిణాఫ్రికా పరస్పర సహకారం

### - దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే బృందంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం


**హైదరాబాద్, జూన్ 3:**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడులు, విద్య, వైద్య సేవలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన అడుగు వేసింది. అందులో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఇరు పక్షాలు చర్చించాయి.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రత్యేకతలను దక్షిణాఫ్రికా ప్రతినిధులకు వివరించారు. ఐటీ, ఫార్మా, రక్షణ, ఏరోస్పేస్ వంటి అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే విధంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. అనేక ప్రపంచ ప్రఖ్యాత ఫార్చ్యూన్-500 కంపెనీలు తమ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు హైదరాబాద్‌ను నాలెడ్జ్ సిటీగా మార్చాయని స్పష్టం చేశారు. వైద్య రంగంలో తెలంగాణ సాధించిన పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో మధ్యప్రాచ్య దేశాలతో పాటు అనేక దేశాల ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. అత్యాధునిక ఆసుపత్రులు, నిపుణులైన వైద్యులు, మెరుగైన ఆరోగ్య మౌలిక వసతులు తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయని పేర్కొన్నారు.

మెడికల్ టూరిజంకు ప్రత్యేక స్థానంహైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ రంగంలో దక్షిణాఫ్రికాతో కలిసి పనిచేసే అవకాశాలను పరిశీలించవచ్చని సూచించారు. గత ఏడాది నిర్వహించిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025" భారీ విజయాన్ని సాధించిందని సీఎం గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొనడంతో తెలంగాణకు కొత్త పెట్టుబడి అవకాశాలు లభించాయని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-



2026"లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు అక్కడి పారిశ్రామికవేత్తలు,





వ్యాపారవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించగా, దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు వెంటనే స్పందించి పెద్ద సంఖ్యలో బృందంతో ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సదస్సు ద్వారా ఇరు దేశాల మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం ద్వారా తెలంగాణ-దక్షిణాఫ్రికా మధ్య విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు, పరిశ్రమల రంగాల్లో కొత్త సహకార అవకాశాలకు మార్గం సుగమమైందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును గురించి కూడా సీఎం వివరించారు. పూర్తిగా పర్యావరణహితంగా, నెట్ జీరో విధానంలో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ఇది కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పారదర్శక పారిశ్రామిక విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని ఆహ్వానించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మెగా ఆసుపత్రులను నిర్మిస్తోందని చెప్పారు. ఆరోగ్య రంగంలో తెలంగాణ-దక్షిణాఫ్రికా భాగస్వామ్యం ఇరు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

## గార్లపాటి కృష్ణారెడ్డి నాయకత్వంలో ఘనంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలు

**నకిరేకల్,నల్లగొండ,జూన్ 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) నల్గొండ జిల్లా మహాసభలు నకిరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి మామిడి మహేందర్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ మహాసభలు విజయవంతమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి సభలకు హాజరయ్యారు. సభకు ముందు నకిరేకల్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి సభా ప్రాంగణం వరకు వందలాది మంది జర్నలిస్టులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. మహాసభలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పోరాటం చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. జిల్లా




ప్రధాన కార్యదర్శి పులి మామిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ప్రతి జర్నలిస్టు సంక్షేమం కోసం కృషి కొనసాగుతుందని అన్నారు. సభకు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. మహాసభల సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత బలోపేతంగా పనిచేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నకిరేకల్‌లో జరిగిన ఈ మహాసభలు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక వార్డు సభలు

### నాలుగు విడతల్లో 48 డివిజన్లలో నిర్వహణ: మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర

**నల్లగొండ,జూన్ 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో సెక్షన్ హెడ్‌లు, వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు, శానిటరీ జవాన్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నాలుగు విడతలుగా మొత్తం 48 డివిజన్లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విడతలో 12 డివిజన్ల చొప్పున సభలు జరుగుతాయని పేర్కొన్నారు.ప్రతి వార్డు అధికారి తనకు కేటాయించిన డివిజన్‌లో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, అమృత్ మిత్ర గ్రూపులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో సభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.వార్డు సభల ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026, నాలుగు రకాల చెత్త వేరు చేయడం, ఈ-వేస్ట్ నిర్వహణ, వర్షాకాల సన్నద్ధత, డ్రైనేజీల శుభ్రత, తాగునీటి సరఫరా, నీటి నిల్వల నివారణ, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, వర్షపు నీటి సంరక్షణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించే విధానాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. రానున్న వర్షాకాలంలో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రజలను ముందస్తుగా చైతన్యపరచాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యమని కమిషనర్ పేర్కొన్నారు. నగర ప్రజలు తమ తమ డివిజన్లలో నిర్వహించే వార్డు సభలకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సహాయ నగర ప్రణాళికాధికారి జె. కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు ఎం. ఆసిమ్ బాబా, టి. ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, పర్యవేక్షణ అధికారులు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు



# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం -- హెచ్.ఆర్. మోహన్

తెలంగాణ రాష్ట్రం అనేది వేలాది మంది అమరుల త్యాగాలు, విద్యార్థుల బలిదానాలు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, కళాకారులు మరియు ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిన పవిత్ర గడ్డ. అలాంటి తెలంగాణ గురించి నిర్లక్ష్యంగా, అవమానకరంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ప్రజాకవి గారి గురించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం. తెలంగాణ ఏర్పడిన సమయంలో "నాకు తెలంగాణ విడిపోవడం ఇష్టం లేదు" అని చెప్పిన వారు,



తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన వారు, ఈరోజు తెలంగాణ ప్రజలకు నీతులు చెప్పే స్థితిలో లేరు. తెలంగాణ సమాజం తన చరిత్రను, తన ఉద్యమాన్ని, తన అమరులను, తన సంస్కృతిని ఎల్లప్పుడూ గౌరవిస్తుంది.

తెలంగాణ అనేది స్వాభిమాన రాష్ట్రం. తెలంగాణ ఉద్యమంలో అమరులైన యువత, విద్యార్థులు, ప్రజల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడే ప్రతి ప్రయత్నాన్ని తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా తిప్పికొడుతుంది. ప్రజాకవి గద్దర్ గారు కేవలం ఒక వ్యక్తి కాదు; తెలంగాణ ఉద్యమానికి ప్రతీక. ఆయనను అవమానించడం అంటే తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడమే. అందువల్ల పవన్ కళ్యాణ్ గారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని తెలంగాణ ప్రజలకు, గద్దర్ గారి అభిమానులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

తెలంగాణ గడ్డపైకి వచ్చే ప్రతి నాయకుడు ఈ నేల చరిత్రను, ఉద్యమ వారసత్వాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించాల్సిందే. తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని కించపరిచే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం తీవ్రంగా ఖండిస్తోంది.

ఇట్లు,
హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

# స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సమావేశం



**న్యూఢిల్లీ...**

భువనగిరి ఎంపీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్‌లో జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పీఎం స్వనిధి పథకం అమలు పురోగతిని సమీక్షించారు. వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగుదల, ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ సాధికారత మరియు ఆర్థిక కార్యకలాపాల ప్రోత్సాహంపై కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాల జారీ, డాక్యుమెంటేషన్ ఇబ్బందులు, అర్హులైన వీధి వ్యాపారుల గుర్తింపు, అలాగే క్రెడిట్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పథకం ప్రయోజనాలు ప్రతి అర్హులైన వీధి వ్యాపారికి సకాలంలో అందేలా విధానాలను సరళీకృతం చేయాలని ఆయన సూచించారు.

# జినుగ అమరేందర్ రెడ్డి - భవాని దంపతుల కుమార్తెల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు

జినుగ అమరేందర్ రెడ్డి - భవాని దంపతుల కుమార్తెల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ



వేడుకలకు హాజరైన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు చిన్నారులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి గారు, కాలుసాని సుధాకర్ రెడ్డి గారు, సోమ సత్తయ్య చారి గారు, చిట్టిమల్ల మహేష్ గారు, అనుమాండ్ల మురళి గారు, నెల్లుట్ల నవీన్ గారు, ఈటీవీ విలేకరి శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

టీపీసీసీ సోషల్ మీడియా పాలకుర్తి లినియోజకవర్గం
ఎద్దు మహేష్ యాదవ్

# ఆదివాసీ గుడెల్లో ఇందిరమ్మ ఇండ్ల వెలుగులు..




కొత్తగూడెం సీఎం రేవంత్ రెడ్డి గారి సమక్షం లో సామూహిక గృహప్రవేశాలు..
కొలాం గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు అందజేత..
రెండో విడత లో 2.50లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం గుడిసెలు లేని రాష్ట్రమే మన తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం..??.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# తుమ్మిడి హట్టి ప్రాజెక్టును వ్యతిరేకించే నైతిక హక్కు బండి సంజయ్‌కు లేదు: వేముల వీరేశంగారు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఢ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం తెలిపారుఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారి అసంబద్ధ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

తుమ్మిడి హట్టి ప్రాజెక్టు రాష్ట్రానికి అవసరం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించే దిశగా తుమ్మిడి హట్టి ప్రాజెక్టు కీలకమని వేముల వీరేశంగారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లు మాత్రమే కాదు, రాష్ట్ర అభివృద్ధి కోసం జాతీయ ప్రాజెక్టులను కూడా తీసుకురావాల్సిన బాధ్యత ఈ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులపై ఉందని గుర్తు చేశారు. తుమ్మిడి హట్టి ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న బండి సంజయ్‌కు మా ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఎద్దేవా చేశారు.

బీజేపీ–బీఆర్ఎస్ కుట్రబీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నాయని ఆరోపించారు. గత 10 సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని, వాటిపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించినప్పటికీ కేంద్రం ఇప్పటివరకు తేల్చలేదని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు పట్ల బీజేపీకి మొదటి నుండి వ్యతిరేక ధోరణి ఉందని, నాడు తెలంగాణ ప్రాంతంలో ఇకపై ఒక్క బిడ్డ కూడా బలిదానం కాకూడదనే ఆలోచనతో శ్రీమతి సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు.

ఖజ=, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు

ఖజ= గారికి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉంటే జూన్ 2న అమరవీరులకు నివాళు లర్పించేవారని, ఆయన ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత ముఖ్యమంత్రి అంటూ ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదని విమర్శించారు.ఃూా డిప్యూటీ సీఎం



పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం వెనుక బీజేపీ--బీఆర్ఎస్ రాజకీయ ఆట ఉందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

రాహుల్ గాంధీగారిని ౹ావీ చేసే లక్ష్యం

దేశ రాజకీయాల్లో మార్పు తీసుకువచ్చి శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిగా చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, ఈ లక్ష్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దమ్ము, ధైర్యము కూడా రాహుల్ గాంధీ గారికి వెన్నుదున్నగా ఉంటుందని వేముల వీరేశం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జాతీయ ప్రాజెక్టులు తీసుకురావాలి తప్ప తెలంగాణకు శాపంలా మారకూడదని బండి సంజయ్‌కు హితవు పలికారు.



**నకిరేకల్ నియోజకవర్గం :-**

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన పొట్టేపాక సైదులు గారి ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కళ నెరవేరుతోందన్నారు. ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



# తెలంగాణ---జర్మనీలోని తురింగియా రాష్ట్రం మధ్య ఎంఓయూ

## టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం కీలక ఒప్పందం


## తెలంగాణ రైజింగ్ దర్శనీకతపై జర్మనీ ప్రతినిధుల ప్రశంసలు

**హైదరాబాద్, జూన్ 3:**

తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమైన తెలంగాణతో, జర్మనీలోని తురింగియా రాష్ట్రం పలు కీలక రంగాల్లో భాగస్వామ్యానికి ముందుకొచ్చింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, థురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర ముఖ్యమంత్రి మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో బుధవారం ప్రత్యేకంగా సమావేశం కాగా, ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రగతికి జర్మనీ కితాబు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల పనులను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సమావేశంలో తురింగియా రాష్ట్ర ముఖ్యమంత్రి మారియో వోయిట్ తెలంగాణను భారతదేశంలో అభివృద్ధి, ఆవిష్కరణలకు కేంద్రబిందువుగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన "తెలంగాణ రైజింగ్ - 2047" విజన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి ప్రత్యేకమైనదిగా వ్యాఖ్యానించారు. భారత–జర్మనీ సంబంధాల్లో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. ఇంతటి వృద్ధి సాధించిన రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం తమకు గౌరవంగా ఉందని వివరించారు. రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరేలా కలిసి పనిచేయాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల





స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని వివరించారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన... తురింగియా ముఖ్యమంత్రి మారియో వోయిట్... తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో గుర్తించి, వాటికి అనుగుణంగా తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ యువత ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ విజయాల్లో తెలంగాణ యువత కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రపంచంలోని అనేక అగ్రశ్రేణి సంస్థల్లో హైదరాబాద్‌కు చెందినవారే కీలక పదవుల్లో ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో జర్మన్ భాషా పరిజ్ఞానం కూడా ఎంతో అవసరమని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో జర్మన్ భాషా శిక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంలో సహకరించాలని తురింగియా ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ గురించి కూడా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివరించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్–500 కంపెనీలను తెలంగాణకు ఆకర్షించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నామని తెలిపారు. వ్యాపారాలకు అవసరమైన ప్రపంచ స్థాయి వసతులు హైదరాబాద్‌లో ఉన్నాయని చెప్పారు. ఇటీవల మిస్ వరల్డ్–2025 పోటీలకు వందకు పైగా దేశాల ప్రతినిధులు హైదరాబాద్‌కు రావడం రాష్ట్ర ప్రతిష్టకు నిదర్శనమన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# గేల్ రికార్డు బద్దలు కొడతా..

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. లీగ్ దశలో ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా ఊచకోత కోస్తూ తన జట్టును ప్లేఆఫ్స్ చేర్చడంలో ఈ బీహార్ కుర్రోడు కీలక పాత్ర పోషించాడు. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ గెలిచి టాప్–4లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరెంజ్ క్యాప్ రేసులో దూసుకుపోతున్న వైభవ్ సూర్యవంశీ.. తాజాగా క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఓ కీలక ప్రకటన చేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రీతిలో డబుల్ సెంచరీ బాదుతానని వైభవ్ సూర్యవంశీ ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్ చేస్తున్న 'ది స్విచ్' అనే టాక్ షోలో వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పీటర్సన్‌తో మాట్లాడుతూ.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో నెలకొల్పిన ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల (175లి) ఆల్‌టైమ్ రికార్డును తాను బద్దలు కొట్టాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. "నాకు టీ20 క్రికెట్‌లో 200 పరుగులు చేయాలని ఉంది. నేను గనుక ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు క్రీజులో నిలబడి బ్యాటింగ్ చేయగలిగితే.. కచ్చితంగా క్రిస్ గేల్ రికార్డును దాటి డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటాను" అని వైభవ్ సూర్యవంశీ అత్యంత నమ్మకంతో స్పష్టం చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున గేల్ చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు పదిలంగా ఉంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 41.64 సగటుతో, ఏకంగా 232.27 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 583 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ (హైదరాబాద్‌పై 103 పరుగులు) తో పాటు 3 హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో 5వ స్థానంలో ఉన్న వైభవ్.. లీగ్ దశలో అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగిన టాప్–5 బ్యాటర్లలో నంబర్ వన్‌గా నిలిచాడు. సిక్సర్ల సునామీతో మైదానాన్ని హోరెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. కేవలం 14 మ్యాచ్‌ల్లోనే అతను 53 భారీ సిక్సర్లు కొట్టాడు. 2012లో క్రిస్ గేల్ ఒకే ఐపీఎల్ సీజన్‌లో నమోదు చేసిన అత్యధిక సిక్సర్ల (59) రికార్డును బ్రేక్ చేయడానికి వైభవ్ కేవలం 7 సిక్సర్ల దూరంలో మాత్రమే ఉన్నాడు. మే 27న న్యూ చండీగఢ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో ఈ యంగ్ సెన్సేషన్ ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.







# కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్

కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశ క్రికెట్ బోర్డులో చోటుచేసకున్న పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెనడాకు అందాల్సిన నిధులను రాబోయే 6 నెలల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా కెనడా క్రికెట్ పాలనలో జరుగుతున్న అంతర్గత వివాదాలు, ఐసీసీ నిబంధనల ఉల్లంఘనలపై జరిపిన విచారణల అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నిర్ణయం వల్ల కెనడా క్రికెట్ మ్యాచ్ లపై తక్షణ ప్రభావం పడకపోయినప్పటికీ.. ఆర్థికంగా ఆ బోర్డు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కెనడా క్రికెట్ బోర్డు పూర్తిగా ఐసీసీ ఇచ్చే నిధులపైనే ఆధారపడి నడుస్తోంది. కెనడా క్రికెట్ బోర్డు వార్షికాదాయంలో దాదాపు 63 శాతం వాటా నేరుగా ఐసీసీ ఫండింగ్ ద్వారానే వస్తుంది. 2024 ఆర్థిక సంవత్సర లెక్కల ప్రకారం బోర్డు మొత్తం రాబడి సుమారు 5.7 మిలియన్ కెనడియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) కాగా.. అందులో ఐసీసీ నుంచే ఏకంగా 3.6 మిలియన్ కెనడియన్ డాలర్లు వచ్చాయి. ఇప్పుడు ఈ నిధులన్నీ ఆరు నెలల పాటు ఆగిపోనుండటంతో బోర్డు నిర్వహణ కెనడాకు అత్యంత భారంగా మారనుంది. నిధుల నిలిపివేతకు గల ఖచ్చితమైన కారణాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. కెనడాకు చెందిన 'ద ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ బయటపెట్టిన నిజాలు దీనికి కారణమని తెలుస్తోంది. బోర్డులో ఆర్థిక అవకతవకలు, ఐసీసీ పాలసీల ఉల్లంఘనలపై ఈ ప్రోగ్రామ్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. అంతేకాకుండా గత టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో కెనడా ఆడిన మ్యాచ్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ూజఖ) ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, కెనడా మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ మాట్లాడిన ఒక ఆడియో లీక్ అవ్వడం కూడా బోర్డును మరింత ఇరకాటంలో పడేసింది. జాతీయ జట్టు సెలక్షన్‌లో కొందరు నిర్దిష్ట ఆటగాళ్లనే ఎంపిక చేయాలంటూ బోర్డు సీనియర్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని, మ్యాచ్ ఫిక్సింగ్ ప్రయత్నాలు కూడా జరిగాయని ఆ ఆడియోలో ఆయన ఆరోపించడం సంచలనంగా మారింది. ఈ వివాదాలపై కెనడా క్రికెట్ మీడియా మేనేజర్ జిమ్మీ శర్మ స్పందిస్తూ.. ప్రస్తుత బోర్డుకు ఇవన్నీ గత పాలకులు చేసిన తప్పుల వల్ల వారసత్వంగా వచ్చాయని వెల్లడించారు. బోర్డులో ఉన్న పరిపాలనా లోపాలు, ఆర్థిక నియంత్రణ లోపాలను సరిదిద్దడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఐసీసీ గానీ, కెనడా క్రికెట్ బోర్డు గానీ ఈ సస్పెన్షన్‌పై ఇంకా పూర్తి స్థాయి అధికారిక ప్రకటనలు విడుదల చేయాల్సి ఉంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA




# పొలాచ్చిలో చిరు మూవీ షూటింగ్

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# అరసన్‌లో ప్రియాంక అరుల్ మోహన్

వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ.. దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది అందాల తార ప్రియాంక మోహన్. గతేడాది 'ఓజీ'తో అలరించిన ఈమె.. ఈ ఏడాది 'మేడ్ ఇన్ కొరియా'తో ప్రశంసలు దక్కించుకుంది. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరో శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అరసన్'. వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేసే పనిలో పడిందట చిత్రబృందం. ప్రస్తుతం ఈ విషయంపైనే చర్చలు జరుగుతున్నాయని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రియాంక సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'తో పాటు కవిన్ సరసన మరో చిత్రంలో నాయికగా బిజీగా ఉంది.





# వ్యక్తిత్వ హననం చేసే ట్రోల్స్

## ట్రోల్ చేస్తున్న వారిపై మాధురి మండిపాటు

సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్న వారిపై మండిపడ్డారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురి దీక్షిత్. ఆమె, కథానాయిక త్రిప్తి దిమ్రి, ధర్ణ దుర్గా ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మా బెహెన్'. ఈ నెల 5న ఓటీటీ వేదికగా ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలోనే మాధురి, త్రిప్తి ఓ ఇంటర్వ్యూలో సామాజిక మాధ్యమాల్లో నటీమణులపై వస్తున్న ట్రోల్స్ గురించి తమ వ్యక్తిగత అభిప్రాయాల్ని పంచుకున్నారు. ఐశ్వర్య 20 ఏళ్లుగా కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవుతున్నారు. దేశం మొత్తానికి గర్వ కారణంగా నిలిచిన వ్యక్తి ఆమె. అలాంటి ఆమెను దుస్తులు, ఆకృతి లాంటి ఇతరత్రా వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుని మరి వ్యాఖ్యలు చేస్తున్నారు. అలా చేసి ఆమె స్థాయిని తగ్గించలేరు. అలాంటి వ్యక్తులపై ట్రోల్స్ చేసేవారు నేటి యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో గ్రహించాలని అనుకుంటున్నాను. మీ విలువ మీ రూపం పై ఆధారపడి ఉంటుంది, విజయాలపై కాదు అనే సందేశం ఇస్తున్నారా? ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే సందేశం. ఇది వరకు కూడా ఇలాంటివి ఉండేవి కానీ, ఇప్పుడు ప్రతి చిన్న విషయాన్ని కంటెంట్‌గా మార్చుతున్నారు. ఇది కొంచెం చికాకుగా అనిపించినా.. నేటి వాస్తవమిదే' అన్నారు. త్రిప్తి మాట్లాడుతూ.. 'ఇంట్లో కూర్చుని ఇతరులపై వ్యాఖ్యలు చేయడం చాలా సులభం. కానీ, వారి స్థానంలో ఉండి ఆలోచిస్తే దాని వెనుక పడిన కష్టం గురించి తెలుస్తుంది. అనన్య లేదా ఐశ్వర్య అయినా.. వారిద్దరూ తమ జీవితంలో చాలా కష్టపడ్డారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434